**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసర సమావేశం

# రంగంలోకి అజిత్ దోవల్



ఉగ్రదాడి తెలిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ సౌదీఅరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ తన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకొని భారత్ తిరిగి వచ్చారు. అనంతరం ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నత భద్రతా అధికారులు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ రోజు సాయంత్రం భారత ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయింది. ఈ భేటీలో ఉగ్రదాడి, కౌంటర్ యాక్షన్ ప్లాన్ పై చర్చించనున్నట్లు తెలుస్తుంది. మోడీ అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి రాజ్ నాథ్, అమిత్ షా, జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. ఉగ్రదాడిలో మృతులకు కేబినెట్ కమిటీ నివాళులు అర్పించారు. ఇదిలా ఉంటే.. ఈ సమావేశానికి ముందు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రెస్ మీట్ నిర్వహించి.. ఉగ్రవాద దాడిపై ప్రతీకారం తీర్చుకుంటామని.. ప్రపంచం ఆశ్చర్యపోయేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. తాజా ఉగ్రదాడి నేపథ్యంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కీలకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రధాని మోడీ నివాసంలో జరుగుతున్న భేటీలో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది.

## కొండగట్టులో ఆకలితో అల్లాడిపోతున్నా కోతులు




ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో కోతుల సందడి ఎక్కువగానే ఉంటుంది. ఇక్కడ అంజనేయస్వామి వారు కొండపైన కొలువై ఉన్నారు. చుట్టూ పచ్చని చెట్లు, అటవీ ప్రాంతం కావడంతో చాలా యేళ్లుగా ఇక్కడ కోతుల సంఖ్య పెరుగుతునే ఉంది. ఎటు చూసిన కోతులు సంచరిస్తాయి. అయితే క్రమ క్రమంగా చెట్లు అంతరించిపోవడంతో కోతుల జనావాసాల్లోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోతుల ఆహారం కోసం గతంలో కొండ కింద మంకీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశారు. కానీ ఒక్క పండ్ల మొక్క నాటలేదు. దీంతో గుడి ప్రాంతంలో సంచరిస్తున్న వానరాలు ఆహారం కోసం వేట కొనసాగిస్తున్నాయి. భక్తులు ఏమైనా తీసుకొస్తే లాక్కెళ్తున్నాయి. అంతేకాకుండా.. అప్పుడప్పుడు దాడులకు దిగుతున్నాయి. కోతులకు కడుపు నింపేందుకు దేవస్థానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఆకలితో అల్లాడిపోతున్నాయి కోతులు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వాం దేవస్థానానికి ప్రతి రోజూ పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇతర రాష్ట్రాల నుంచీ.. ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఇక్కడ కొండపైన కొలువై ఉన్న అంజనేయస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇక్కడ చాలా యేళ్లుగా కోతులు ఉన్నాయి. అయితే గతంలో కొండపైన భారీ వృక్షాలు వివిధ రకాల పండ్ల చెట్లు ఉండటంతో ఎలాంటి సమస్య రాలేదు. అయితే అటవీ విస్తీర్ణం తగ్గడంతో పాటు పండ్ల చెట్లు కనుమరుగువుతున్నాయి. దీంతో కోతులన్నీ ఇక ఆలయానికి చేరుకుంటున్నాయి. మొత్తం ఆలయ పరిసర ప్రాంతాల్లోనే కోతులు సంచరిస్తున్నాయి. 15 యేళ్లుగా కోతులు భక్తులను ముప్పితిప్పలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కోతుల ఆహారం కోసం గతంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇక్కడికి వచ్చి వివిధ రకాల పండ్లు ఇక్కడికి వచ్చి కోతులకు పెడుతున్నారు. కానీ.. అ ఏమాత్రం సరిపోవడం లేదు. సహజంగానే హనుమాన్ ఆలయాల వద్ద ఎక్కువగా కోతులు ఉంటాయి. వాటికి కడుపు నింపేందుకు అధికారులు ఎలాంటి ఆలోచన చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి.. కోతుల జోన్ ఏర్పాటు చేసి వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి రోజూ ఇక్కడ కోతులు రంగం చేస్తున్నాయి. ఒక్కసారి కోతి పైకి వస్తే.. చేతిలో ఏం ఉన్న వదిలిపెట్టి వెళ్తారు. గతంలో చేతిలో ఉన్న బ్యాగ్‌లు, సెల్‌పోన్లు ఎత్తుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. వాటిని మళ్లీ కోతుల నుంచీ తీసుకోవడానికి భక్తులు నానా తంటాలు పడాల్సి వస్తుంది. అయితే.. మంకీ ఫుడ్ కోర్టును అభివృద్ధి చేసి, భారీగా పండ్ల మొక్కలు పెంచితే తప్ప కొంత మేరకు భక్తులకు బాధలు తప్పేలా లేవు. లేదంటే.. భయం.. భయంగానే భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ కోతులు ఎక్కువగా ఉన్నాయని, చేతిలో ప్రసాదం పట్టుకుంటే ఎత్తుకొని వెళ్తున్నాయని భక్తులు అంటున్నారు. చాలా జాగ్రత్తగా తీసుకొని వెళ్తున్నామని చెబుతున్నారు. పిల్లలు భయపడుతున్నారని అంటున్నారు. కోతుల కోసం.. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి, వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం పై యువకుల ఆసక్తి





రాజీవ్ యువ వికాసం పథకం పై యువకుల ఆసక్తి. రాజీవ్? యువ వికాసం పథకంలో ఎక్కువ మంది రూ. 2 లక్షల నుంచి 4 లక్షల విలువైన యూనిట్లకే అప్లై చేసుకున్నారు. ఈ యూనిట్లకు 70% సబ్సిడీతో గరిష్ఠంగా రూ. 2.80 లక్షల వరకు సబ్సిడీ రానుంది. మొత్తం దరఖాస్తుల్లో 76.46 శాతం ఈ కేటగిరీవే ఉన్నాయి. ఈ యూనిట్లతోనే మెరుగైన స్వయం ఉపాధి అవకాశాలు పొందొచ్చని నిరుద్యోగులు భావిస్తున్నారు. 100% సబ్సిడీకి సంబంధించిన రూ.50 వేల రుణాలకు కేవలం 39 వేల దరఖాస్తులు వచ్చాయి. రోజువారీ చిన్న వ్యాపారాలకు ఈ 50 వేల రుణాలు ఉపయోగపడ తాయని ప్రభుత్వం భావించినా.. యువత వీటిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. రూ.50 వేల నుంచి 1 లక్షలోపు రుణాలకు (90% సబ్సిడీ) 93 వేల మంది అప్లయ్? చేసుకున్నారు. కార్పొరేషన్ల వారీగా చూస్తే బీసీ కింద 8.01 లక్షలు, ఎస్సీ కింద 3.92 లక్షలు, మైనార్టీ కింద 2.04 లక్షలు, ఎస్టీ కింద 1.83 లక్షలు, ఈడబ్ల్యూఎస్?కింద 37 వేలు, క్రిస్టియన్ కింద 4 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.





## తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ సూచన




రాష్ట్రంలో రోజు రోజుకు ఎండల తీవ్రత భారీగా పెరుగుతుంది. రానున్న రోజులలో ఎండలు మరింత పెరిగా అవకాశం ఉన్నందున మధ్యాహ్న సమయంలో అవసరం ఉంటే తప్ప బయటకి రాకూడదని తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు తప్ప మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు. రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. రెడ్ అలెర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలకు మినహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ. పెరుగుతున్న రాత్రి పూట ఉ ష్ణోగ్రతలతో తీవ్ర ఉక్కపోత నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడ గాల్పుల ప్రభావం ఉంటుందని పేర్కొనింది. ఇక, వడ దెబ్బ ప్రభావంతో మరణాలు మరింతగా పెరిగే ఛాన్స్ ఉంది అని హెచ్చరించారు. కాబట్టి అవసరం ఉంటేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు జారీ చేశారు.

## భూభారతిపై అవగాహన సదస్సు ను సద్వినియోగం చేసుకోవాలి



**–తహశీల్దార్ రమేష్...**

**జమ్మికుంట, ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి ):** ధరణి పోర్టల్ లో నివృత్తి కాని సమస్యలకు పరిష్కారం చేయడానికి,రైతుల భూములకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం భూభారతీ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిపై అవగాహన సదస్సులను నిర్వహిస్తుంది. ఇందులోభాగంగా ఈ నెల 25 వ తేదీన పట్టణంలోని మున్సిపల్ పాత కార్యాలయంలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజా,మాజి ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొనాలని కోరారు.

## కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండించిన ఐఎంఎ



**జహీరాబాద్, ఏప్రిల్ 23 (మన వార్తా):** కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జహీరాబాద్ శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం విష్ణువర్ధన్ రెడ్డి ఖండించారు. కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లాలో మినీ స్విడ్జర్ లాండ్ గా పేరుగాంచిన పహాల్గాం లో జరిగిన ఉగ్రవాదుల మారణ ఖాండను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జహీరాబాద్ శాఖ తీవ్రంగా ఖండిఇస్తుందని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పర్యటిస్తున్న అమాయక టూరిస్టులపై సైనిక దుస్తులలో వచ్చి ఉగ్రవాదులు జరిపిన దాడి దేశ ప్రతిష్టకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని విచారం వ్యక్తం చేశారు. 28 మంది పర్యాటకులు ఉగ్రదాడి లో చనిపోయారని, వందల మంది గాయాల పాలయ్యారని ఇది ఉగ్రవాద అమానుషం అన్నారు. దేశ భద్రతా బలగాలను పెంచి ఇటువంటి దుర్మార్గపు అమానుష ఉగ్రవాద మూఠాలను ఉక్కు పాదాలతో అణచివేయాలని కోరారు. భారత దేశ శాంతికాముక ప్రతిష్టను నిలబెట్టి ప్రజలలో ప్రశాంతత నెలకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టుదలతో చదివితేనే అనుకున్నది సాధిస్తాం



**జహీరాబాద్, ఏప్రిల్ 23 (మన వార్తా):** ఇష్టపడి కష్టపడి పట్టుదలతో చదివితేనే అనుకున్నది సాధిస్తామని బెంగలూరు ఎంఎస్ రామయ్య కాలేజ్ రీసర్చ్ స్కాలర్ ప్రకాష్ అన్నారు. జహీరాబాద్ శ్రామిక భవన్ లో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సదస్సులో పాల్గొన్న ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏం చేయాలో ముందే నిర్ణయించుకుని విద్యార్థులు మనసు పెట్టి, బాగా చదివితేనే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు. తమకు తెలియని అంశాల్ని అనుభవజ్ఞులతో నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న చదువు అనంతరం ఏం చేయాలి, ఏం చదవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్ష కంటే పునరావాసమే ముఖ్యం..



**జమ్మికుంట, ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి):** తప్పుడు అడుగులు వేస్తూ వ్యసనాలకు బానిసలు అవుతున్న యువతను శిక్షించడము కంటే వారికి పునరావాసము కల్పించడం ముఖ్యమని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజి కళాశాలలో బుధవారం కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు శిక్ష, పునరావాసం అనే అంశం పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రెండు బృందాలుగా ఏర్పడి ఉత్సహంగా చర్చను చేపట్టారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని, డ్రగ్స్ కు బానిసలైనవారిని శిక్షించాలని, డ్రగ్స్ మత్తులో యవత అనేక నేరాలకు పాల్పడుతున్నారని, వారిని చట్ట ప్రకారంగా శిక్షించాలని ఒక వర్గం అభిప్రాయం వ్యక్తం చేయగా, రెండవ వర్గం విద్యార్థులు స్నేహితుల వల్లనో, ఇతరుల వల్లనో క్షణికావేశానికీ గురై డ్రగ్స్ కు బానిసలైనా యువకులను శిక్షించడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వారికి పునరావసం కల్పించి కొత్త జీవితాన్ని కల్పించడమే ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్, యాంటీ డ్రగ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ సి. రాజకుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. రవి, ఎల్. రవిందర్, కిరణ్ కుమార్, సాయి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం ఎంపిక కావడం హర్షణీయం

**– ఆర్మీలో ఎంపిక అయిన యువకుడికి ఘన సన్మానం...**

**జైనూర్ : ఏప్రిల్ 23 ( మాన వార్త )** మారుమూల మండలమైన %ఝఱఅశీశీ% మండలం నుండి దేశ సేవ కోసం ఆర్మీలో ఎంపిక కావడం హర్షనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావు అన్నారు. బుధవారం జైనుర్ మండల కేంద్రంలో గల కేరళ గ్రామర్ పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ గ్రామార్ పాఠశాల పూర్వ విద్యార్థి శివప్రసాద్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంపై అభినందించారు. శివ ప్రసాద్ మరియు అతని తల్లిదండ్రులకు శాలువాతో సన్మానం చేశారు. కేరళ గ్రామర్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, న్యాయశాఖ, పోలీసు శాఖ లో ఉద్యోగాలు సాధించడంతోపాటు ఉన్నత చదువుల్లో రాణించడం గర్వకారణం అన్నారు. విద్యుత్ సంవత్సరం ముగుస్తున్నందున పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫెరోస్ ఖాన్, వంజారి సంగం రాష్ట్ర నాయకులు డాక్టర్ గోపీనాథ్ గిత్తే, నాయకులు కొట్నక్ దౌలత్ రావు, పేందూరు ప్రకాష్, షేక్ హైదర్, పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ప్రిన్సిపాల్ షేక్ అఖిల్, డైరెక్టర్ రిజ్వానా కౌసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మాజీ నాయకులకు ఆహ్వానం



**–వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని మనవి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23 (మనవార్త ప్రతినిధి )**

ఈనెల 25,26, 27 న ఖమ్మం లో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మాజీ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం అందిందని రెండో రోజు 26 న భక్త రామదాస కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుంచి పూర్వ నాయకులతో సభ ఉంటుంది అని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త, సిద్దెల రవి పేర్కొన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన ప్రతి నాయకుడు ఆ సభలో పాల్గొని, గత ఉద్యమ పంథా అనుభవాన్ని, ప్రస్తుత నాయకత్వానికి తెలపడంతోపాటు, నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు రాబోయే సవాళ్ళను ఎదుర్కొనే బలమైన విద్యార్థి ఉద్యమ నిర్మాణ రూపకల్పనకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఆ సంఘం మాజీ నాయకులతో ఈ ప్రత్యేక సభ ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దెల రవి అన్నా ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి వెంకట్, ఏం సాయిబాబా, రాష్ట్ర మాజీ నాయకులు సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొంటారని సిద్దెల రవి తెలిపారు.

## భూభారతి చట్టం రైతులకు చుట్టం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 23**

చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సదస్సుని మెదక్ ఆర్డీవో రమాదేవి, చిన్న శంకరంపేట తాసిల్దార్ మన్నన్, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా...పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు,అవగాహన సదస్సు హాజరైన.రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేసారు అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు చుట్టమని, భూమి హక్కులు భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని ఆయన అన్నారు,మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కానీ అనేక సమస్యలకు. భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు చేర్పులకు, అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఏడిఏ విజయనిర్మల, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## భూభారతిపై రైతులకు అవగాహన కల్పించాలి..



**–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**–భూభారతిపై హన్మాజీపేటలో అవగాహన సదస్సు...**

**–హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్...**

**వేములవాడ , ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో 20 వేల కోట్ల పై చిలుకు రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే తాను, కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందించిన సన్నపు వడ్లకు బోనస్ చెల్లించడం జరుగుతుంది. తద్వారా రైతులకు ఒక భరోసా కలుగుతుందని విప్ వివరించారు. మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను వివరించారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తారని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎమ్ సీ చైర్మెన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, అబూ బాకర్, వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు తదితరులు ఉన్నారు.

## గిరి గ్రామాల్లో నీటి కష్టాలు



**–బోరుబావుల నుంచి చుక్క నీరు రాక..**

**–బిందెడు నీటి కోసం అల్లాడుతున్నా గిరిజనులు**

**జైనూర్ : ఏప్రిల్ 23 ( మాన వార్త )** గిరి గ్రామాల్లో నీటి కష్టాలు మొదలయ్యాయి బిందెడు నీటి కోసం అల్లాడుతున్నా గూడా మామడ గిరిజనులు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లోనీ గూడా మామడ గ్రామపంచాయతి లో కొలం గూడా గ్రామంలో మంచి నీరు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ అంటూ గొప్పలు చెపుతున్న నాయకులు అధికారులు పటించలేక. మిషన్ భగీరథ నీరు కూడా గ్రామంలో రావడం లేదు ప్రజలకు ముగజీవులకు అందరికి భావి నీరు దిక్కు అయింది. నీటి కొరకు కష్టాలు పడుతున్న 30-40 ఆదివాసీ కుటుంబాలు 200 జనాభా ఉన్న గ్రామంలో ఓకే ఒక బోర్ ఉన్నా గానీ అది కూడా నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారు. మంచి నీరు లేకపోవడంతో బావి నీరే తాగుతున్న కొలం గూడా వాసిలు. ముత్త పటేల్ గంగారాం మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు సమస్యకు పరిష్కారించి, గిరిజనుల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్థులందరూ కోరుకుంటున్నారు.



## ఈనెల 25న నార్సింగి రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 23**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14న కొత్తగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టం పైన నార్సింగి మండల కేంద్రంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తాసిల్దార్ షేక్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని రైతులకు కొత్త చట్టం పై అవగాహన కల్పిస్తారని తాహసిల్దార్ షేక్ కరీం తెలిపారు. 25వ తేది శుక్రవారం ఉదయం 10గంటలకు నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. కావున ఈ అవగాహన సదస్సు కు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా రైతులు హాజరై సదస్సను విజయవంతం చేయాలని స్థానిక తహసిల్దార్ షేక్ కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి యాదగిరి పాల్గొన్నారు.

## సంకాపూర్ లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**నార్సింగి (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 23**

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నేడు నార్సింగ్ మండల్ సంకాపూర్ గ్రామంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సంకాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు మరియు కేశవులు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమా ముఖ్య అతిథిగా నార్సింగ్ మండల్ కోఆర్డినేటర్ జూకంటి రాజ గౌడ్ పాల్గొన్నారు గ్రామంలో వాడ వాడ తిరుగుతూ రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద చేస్తున్న దాడిని ఆపాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్రెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్, ఫిషర్మెన్ సుధాకర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బాకారపు వైష్ణవి



**శంకరపట్నం:ఏప్రిల్23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన బాకారపు కుమారస్వామి- లత దంపతుల కూతురు వైష్ణవి కరీంనగర్ లోని భగత్ నగర్ ట్రినిటీ జూనియర్ కాలేజీలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతుంది.మంగళవారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి కాలేజీలో ప్రథమ స్థానంలో నిలిచింది.కాగా విద్యార్థి వైష్ణవిని కాలేజీ యాజమాన్యంతో పాటు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## విద్యార్థిని సన్మానించిన గ్రామస్తులు



**శంకరపట్నం:ఏప్రిల్ 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన పైడిపల్లి చరణ్ 992/1000 మార్కులు,గుర్రం నరేందర్ 882/1000 మార్కులు సాధించారు. మండలంలో టాపర్ గా నిలిచిన విద్యార్థిని పైడిపల్లి చరణ్ ను గ్రామస్తులు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ..చరణ్ చిన్నతనం నుండి చదువుతోపాటు క్రీడల్లో చురుగ్గా ఉండే వాడని తెలిపారు.రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువకులు గ్రామస్తులు ఉన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వక కలిసిన బార్ కార్యవర్గం



**-పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘన సన్మానం..**

**వేములవాడ , ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య...**

**హనుమకొండ ఏప్రిల్ 23(మనవార్త ప్రతినిధి):** రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారుల ఎంపిక తర్వాతనే యూనిట్ల కు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీని బ్యాంకు ద్వారా మంజూరు అయ్యేవిధంగా అధికారులు బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అన్నారు.కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో బిసి, ఎస్సీ, ట్రైబల్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 63 కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా జిల్లాలోని వివిధ యూనిట్లను నెలకొల్పేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను ఎంపీడీవోలు అందజేసేటప్పుడే బ్యాంకు ఖాతాలను కూడా జత చేసి అందించాలన్నారు. మండల స్థాయి ఎంపిక కమిటీ మే 10నాటికి లబ్ధిదారులు ఎంపిక జాబితా ను సమర్పించాలన్నారు.మండల స్థాయిలో ఐదు రోజుల్లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించుకోవాల న్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు, బ్యాంకర్లకు సూచించారు.ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక తర్వాత వారు ఎంచుకున్న యూనిట్లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంపై ఆయా మండలాల పరిధిలోని ఎంపీడీవోలతో బ్యాంకర్లు సమావేశం కావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ,జిల్లా లోని పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## పోరాట సభ కాదు.. రజక రజతోత్సవ సభ



**-బిఆర్ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ సభ మాత్రమే...**

**-బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు...**

హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ తోపాటు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్ల తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించి ప్రెస్ మీట్ లో కేటీఆర్ మాట్లాడుతూ 24 సంవత్సరాలు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగింది కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని రెండు పర్యాయాలు అభివృద్ధి పదంలో నడిపించి ఈనెల 27న 25వ రజతోత్సవ సభను నిర్వహించుకుంటున్న సందర్భంగా ఎల్కతుర్తి చింతలపల్లి లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగుతుంది మూడు ఉమ్మడి జిల్లాల రహదారుల నుండి వచ్చే కార్యకర్తల వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది వరంగల్ రూట్ నుండి వచ్చే వాహనాలకు ఎల్కతుర్తి ప్రారంభంలోనే ఏర్పాటు చేయడం జరిగింది ఇటు సిద్దిపేట నుండి వచ్చే వాహనాలకు ఇంద్రనగర్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది కరీంనగర్ నుండి వచ్చే వాహనాలను ఎల్కతుర్తి గ్రానైట్స్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభ ఎవరిపై పోరాటం చేసేందుకు కాదు మా పార్టీ రజతోత్సవ సభ మాత్రమే సభకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన తాత్కాలిక అంబులెన్స్ సదుపాయం . తాత్కాలిక హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా సభకు వచ్చే కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా టాయిలెట్స్ గాని 10 లక్షల వాటర్ బాటిల్స్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది . వీలైనంత త్వరగా సభ ప్రాంగణానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.అనంతరం ప్రెస్ మీట్ ప్రారంభానికి ముందు జమ్ము కాశ్మీర్లో జరిగినటువంటి ఉగ్రదాడిలో మన దేశ పౌరులు చనిపోయిన సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఈ సందర్భంగా ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి తంగెడ శాలిని శ్రీపతి రమాదేవి మేకల స్వప్న కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య మదన్ మోహన్ రావు సాతూరి చంద్రమౌళి వేముల సమ్మయ్య వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ హింగే రాజేశ్వరరావు హింగే భాస్కర్ అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ పాటి భగవాన్ గౌడ్ నవీన్ రావ్ వంగ సతీష్ కిరణ్ గౌడ్ కొంగ ప్రవీణ్ డెంగు రమేష్ బొంకురి కార్తీక్ అడ్డూరి నవీన్ సందెల నరేష్ అడ్డూరి అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకురి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రామ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ తెలంగాణ గిరిజన బాలికల గురుకుల విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు



**వేములవాడ, ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్(ఐసీఐ) రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వెళ్తున్నారు సెలవులు 50రోజులు ఉన్నాయి కాబట్టి విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది కాబట్టి ఈ సెలవుల సమయం లో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని వారు ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారు అని దానికి సంబంధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు అని అన్నారు ఎప్పుడు అయితే ఒక సరి అయిన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారు అని అన్నారు.విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమి ఉండదన్నారు. ప్రస్తుతం పరిస్థితులలో చాలా మంది తమకు ఉన్న సమయాన్ని వారికీ అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం వేస్ట్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపోకుండా హాలిడేస్ తరువాత కొత్త తరగతి లోకి అడుగు పెడుతారు కాబట్టి ఈ సెలవుల సమయం లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ మాట్లాడుతూ సెలవుల సమయం లో తల్లిదండ్రుల కు చేదోడు వాదోడు గా ఉండాలని అమ్మ కు ఎప్పుడు సహాయం చేస్తూ ఉండాలన్నారు. బంధువులు, పెద్దలు మేచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ మేడం తో పాటు అధ్యాపకురాళ్లు , ఉపాధ్యాయులు హాజరు అయి ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి ని, ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ ని సన్మానించి సత్కరించారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**హసన్ పర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాస్ కు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రమోట్ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకొని ప్రభుత్వపరంగా లెక్కించదగిన విద్యను ప్రారంభిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఆశీర్వదించాడు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వృత్యాలను పాఠశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి,ఎలుక రాజు సదానందం,గంజి బద్రీ నారాయణ రెడ్డి,గడ్డం వెంకటేశ్వర్లు,కిండర్ గార్డెన్ ఉపాధ్యాయునిలు ప్రత్యూష, విజిత,లాస్య లతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేరమేరి నూతన ఎస్సైగా నైని మధుకర్




**జైనూర్ : ఏప్రిల్ 23 ( మాన వార్త )** కేరమేరి నూతన ఎస్సైగా మధుకర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో పనిచేసిన ఎస్సై విజయ్ కౌటాల కు బదిలీ అయ్యారు. కౌటాల నుండి బదిలీ పై కేరామేరీ కి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటా ప్రజలకు అందుబాటులో ఉంది సేవలు అందిస్తా అన్నారు.

## వరంగల్లో జరిగే బిఆర్ఎస్ సభకు లక్షలాదిగా తరలి రండి



**–బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23 (మన వార్తా ప్రతినిధి)** సిల్వర్ జూబ్లీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కెసిఆర్ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27న జరుగు బి ఆర్ ఎస్ పార్టీ పండుగ సందర్భంగా ప్రతి పల్లెల్లో గ్రామాల్లో పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది ఈరోజు బి ఆర్ఎస్ పార్టీ దిమ్మెకు రంగులు వేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమంలో గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి క్నెర్ల వెంకటేశ్వర్లు డోజర్ నరసింహారావు ఇనుముల నవీన్ నూతలపాటి నవీన్ కూసాల గోపి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ చారికుటుంబానికి ఫౌండేషన్5000ఆర్థిక సహాయం



**ఏప్రిల్ 23 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన కాసుల అరవింద్ చారి అనే యువకుడు ఈ మధ్యనే ప్రమాదవశాత్తు మరణించాడు. ఇతని మరణంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వీరి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ తరపున 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మానవతా దృక్పథం తో చనిపోయిన యువకుడి ఇద్దరు పిల్లలు 10వ తరగతి పూర్తి చేసే వరకు మిత్ర ఫౌండేషన్ తరపున తన సొంత ఖర్చులతో చదివిస్తానని వారి కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది.

## శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న



**–రాజన్న జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి. నీరజ..**

**వేములవాడ , ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)** జిల్లా జడ్జి కి, వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్, జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జ్యోతి కిరణ్మయి, ఆలయ ఈ.ఓ కె వినోద్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు, ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చక స్వాములు జిల్లా జడ్జి కి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## భూ వివాదాలను పరిష్కరించడం కోసమే భూ భారత్ చట్టం



**–మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 23** రైతుల భూమి వివాదాలను పరిష్కరించి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండలం రైతు వేదిక లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్. రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్ సంబంధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు భూభారతిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి, మండల తహసిల్దార్ శ్రీకాంత్, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పదవీ అడ్డుపెట్టుకుని కౌశిక్ రెడ్డి అరాచకాలు



**హుజురాబాద్,ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి):** ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సభ్య సమాజంలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలి కానీ పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను,ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం వంగపల్లి-గుండేడు గ్రామ సరిహద్దులో ఉన్న గ్రానైట్ వ్యాపారి కట్టా మనోజ్ రెడ్డి దగ్గర హుజురాబాద్ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేశాడని సాక్షాత్తు వాళ్ళ భార్య రమాదేవి సుబేదారి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం,అదీ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ప్రతినిధిపై మహిళ దరఖాస్తు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,కౌశిక్ రెడ్డి చర్యలవల్ల ఇప్పటికే హుజురాబాద్ నియోజక వర్గ పరువు దిగజారుతుందని ఇలాంటి చర్యల ద్వారా మరింత దిగజార్చుతున్నాడని వారు అన్నారు. గతంలో కూడా అనేకమందిని బెదిరించి ఇబ్బందులకు గురిచేసాడని ఇలాంటి ఎమ్మెల్యేను ఎందుకు గెలిపించుకున్నామని హుజురాబాద్ ప్రజలు అంతర్మదనంలో పడ్డారని అన్నారు. హైదరాబాద్ లో నీతి మాటలు చెప్పే కేటిఆర్ మీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై మీ వైఖరేంటో తెలియజేయాలని,ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎన్నికలు జరిపితే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు. 10 మంది ఎమ్మెల్యేల విషయంలో ఉప ఎన్నికలు వస్తాయని కేటిఆర్ పదే,పదే చెప్పడం కాదనీ కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని,అప్పుడు మీరో,మేమో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని ప్రణవ్ అన్నారు. కౌశిక్ రెడ్డి అరాచకాలు ఇంకెన్ని బయటపడతాయో అని ప్రజలు చర్చింటుకుంటున్నారని, కౌశిక్ రెడ్డి భాదితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు. ఎమ్మెల్సీగా హుజురాబాద్ కు ఏం నిధులు తీసుకొచ్చావని అడిగితే ఇప్పటివరకు సమాధానం లేదని,ఉప ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు చేశారో అందరికీ తెలిసిందే అని,ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,కమలాపూర్ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ-రవీందర్,హుజురాబాద్ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,హుజురాబాద్ మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,నాగమణి,వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన 26 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని,పార్టీలకతీతంగా ఒక్కటిగా పోరాడి ఉగ్రవాద సంస్థల నివారణకు కృషి చేయాలని కోరారు. ఉగ్రదాడుల విషయంలో కేంద్రం కఠినంగా ఉండాలని,ఇలాంటివి జరగకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని మూడవరోజు నిరసన కార్యక్రమం




**హనుమకొండ కె యు (మనవార్త ప్రతినిధి):** ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్. 21 రద్దు చేయాలని వరుసగా మూడవరోజు పార్ట్ టైం అధ్యాపకులు కేయు పరిపాలనా భవనం ముందు తమ అత్యున్నత విద్యార్హత డాక్టరేట్ ని ప్రదర్శిస్తూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ 15 నుండి 20 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో బోధన చేయటానికి పనికి వచ్చిన మేము అవకాశాలుకి పనికిరామా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు. జీవో నెంబర్ 21 లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని అధ్యాపక నియామకాలలో పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయం అని అభిప్రాయపడినారు. విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపక నియామకాలలో ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ బోధన అనుభవం అత్యున్నత విద్యార్హతలు ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే అధ్యాపక నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు తక్కువ వేతనాలతో పని చేయించుకుని శ్రమదోపిడికి గురిచేసిన ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ దేవోజి నాయక్,డాక్టర్ మోహన్, డాక్టర్ వినోద,డాక్టర్ భాగ్యమ్మ,డాక్టర్ చారి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ సుజాత, డాక్టర్ రవీందర్,డాక్టర్ విజయ, డాక్టర్ వాణిదేవి, డాక్టర్ సరిత, డాక్టర్ జోత్స్న,డాక్టర్ మౌనిక, డాక్టర్ మాధవి, డాక్టర్ కవిత, డాక్టర్ కుమార్ స్వామి,డాక్టర్ నాగరాజు, డాక్టర్ సురేష్,డాక్టర్ ఫణి,డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శంకర్, డాక్టర్ వావిళ్ళ కుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రజనీకుమార్, డాక్టర్ సుమలత,డాక్టర్ వీణ,డాక్టర్ జాస్మిన్,డాక్టర్ స్వామి చరణ్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారుపూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

# ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించండి




**-బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిన్న పాకిస్తానీ ఉగ్రవాదుల తూటాలకు బలైన భారతమాత ముద్దుబిడ్డలకు నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తు చని పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని భువనగిరి పట్టణ వినాయక చౌరస్తా నుండి జగదేవపుర్ చౌరస్తా మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. టెర్రరిజం , టెర్రరిజానికి అండగా ఉన్న దేశం తప్పకుండా మూల్యం చెల్లిస్తుంది. 370 ఆర్టికల్ రద్దు చేయబడిన తర్వాత ఇప్పుడిప్పుడే జమ్మూ కాశ్మీర్ ఊపిరి పీల్చుకొని స్వేచ్ఛ స్వాతంత్రాలు పొంది అభివృద్ధి జరుగుతుంది. కళ్ళుకుట్టి పాకిస్తాన్ లో శాంతిభద్రతలు కాపాడుకోలేని ఆ ప్రభుత్వాలు భారతదేశంను అస్థిరపరచడానికి నీచమైన కుట్రలో భాగానికి నిదర్శనం ఈ దాడి. మీరు హిందువులా..ముస్లింలా అని అడిగి ఏరుకోరి మన బిడ్డల్ని చంపారు. వారి రక్తాన్ని కళ్ళజోసిన వారి అంతమే మన కర్తవ్యం అని ప్రతిమ బూనుతుంనాం. ప్రపంచ దేశాలు అన్ని భారత్ కు మద్దతు ప్రకటించాయి. టెర్రరిజం ఎక్కడున్నా అంతం చేయాల్సిందే. మోడీ నాయకత్వంలో 11 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్నాం. టెర్రరిస్ట్ దాడులు లేకుండా , బాంబుల తుపాకుల మోతలు లేకుండా దేశం ముందుకు పోతున్న తరుణంలో ఇలాంటిబి దుర్మార్గమైన చర్యకు తప్పకుండా మూల్యం చెల్లించక తప్పదు. ఈ పిరికిపందల చర్యను సంపూర్ణంగా ఖండిస్తున్నమన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు పాశం భాస్కర్ , రత్నపురం బలరాం , మాయ దశరథ , యువమోర్చా నాయకులు కొలిచేరిమా మల్లికార్జున్ , బూరుగు మణికంఠ గౌడ్ , మంగు నరసింహారావు , బట్టు క్రాంతి , బొజ్జ శివ ప్రసాద్ , ముత్యాల సాయి కుమార్ , బోడ స్వామి , నరాల రమేష్ , రావుల సంతోష్ , బిజెపి నాయకులు రాళ్ల బండి కృష్ణ చారి , మహమ్మద్ , శ్రీనివాస్ , రమేష్ , లక్ష్మీనారాయణ , సతీష్ , కోటేష్ , రాజు , ఆంజనేయులు , చంద్రశేఖర్ , నర్సింగ్ , నాగరాజు , ఉషా కిరణ్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర్ స్వామి ఆలయ 29 రోజుల హుండీ ఆదాయం వివరాలు



**వేములవాడ , ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు ఆలయ ఓపెన్ స్లాబ్ యందు నిర్వహించగా 29 రోజుల హుండీ ఆదాయం రూ. 2కోట్ల,1లక్ష,53 వెయిల,852 లు , మిశ్రమ బంగారం 184 గ్రాములు,వెండి 12 కిలోల 300 గ్రాములు,గా వచ్చింది.హుండీ లెక్కింపు ఆలయ ఈ.ఓ కె.వినోద్ రెడ్డి పర్యవేక్షణలో మరియు సహాయ కమిషనర్ కార్యాలయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలనలో నిర్వహించారు.ఆలయ సిబ్బంది ,శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు హుండీ వెంపకము నందు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వక కలిసిన ఏజిపి



**-పూల మొక్క అందించి శాలువాతో సన్మానం..**

**వేములవాడ , ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ను బుధవారం సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ (ఏజిపి) బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి




**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మంగళవారం రోజు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 2024-2025 విద్యాసంవత్సరము నకు గాను ఉత్తమ పలితాలు సాదించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్దులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని , అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్దులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమణి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమంగా రావడం అభినందనీయమని , అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను పేరుపేరునా అభినందిస్తూ విద్యలో జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలన్నారు.

# పహల్గాము లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము



**-బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలి..**

**-దాడికి పాల్పడిన ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షించాలి..**

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్...**

**గజ్వేల్ ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిఐటియు యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని, బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు దాడిపై విలేకరులకు ప్రకటన విడుదల చేస్తూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామని క్షతగాత్రులు తొందరగా కోలుకుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు అత్యంత హేయమైన, హింసాత్మాకమైన ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు కాశ్మీర్ లో అంతా బాగుంది..శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం అంటున్న కేంద్ర ప్రభుత్వం ఈ చర్యతోటైనా శాంతి భద్రత విషయంలో మరింత పటిష్టంగా ఉండాలని కోరారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## వరదరాజ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన మాజీ జడ్పీటీసీ రామచంద్రం



**గజ్వేల్ ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో వరదరాజ స్వామి దేవాలయాన్ని దాతల సహాయంతో పునర్నిర్మాణం చేస్తున్నారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం తమ వంతుగా 51,111/-విరాళాలు అందించారు. ఈ నగదును దేవాలయ అర్చకులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, రామచంద్రం ను అభినందించి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా తమ రాజకీయ జీవితంలో ఎంతో మంది పేద కుటుంబాలకు లక్షలాది రూపాయలు ఆర్థిక సాయం అందించి నేడు దేవాలయాలకు కూడా తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్న రామచంద్రం అభినందనీయుడని పూజారి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్ కుమార్, అర్చకులు వేణుగోపాల్ చారి, పురుషోత్తమ చారి, నాయకులు లక్కాకుల నరేష్, తుమ్మ కృష్ణ, అంతని నర్సింలు, శ్రీశైలం,బిక్షపతి, నరేష్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి హేయమైన చర్య - కొన్యాల బాల్ రెడ్డి



**-ఉగ్రవాదుల దాడికి నిరసనగా క్షీరసాగర్ లో కొవ్వొత్తుల ర్యాలీ..**

**గజ్వేల్ ఏప్రిల్ 23 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జమ్మూ కాశ్మీర్ పహల్ గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి దాదాపు 28 మంది హిందువులను టెర్రరిస్టులు పొట్టన పెట్టుకోవడం అమానుషమని ఇలాంటి దాడులు సభ్య సమాజం ఏమాత్రం సహించదని కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో కేబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ నుండి గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు హేయమైన చర్యగా భావిస్తూ ఉగ్రవాదుల దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందువులైన ముస్లింలైనా ఒంట్లో పారే రక్తం ఒకటేనని హింసకాండను హింసాత్మక చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి ఘటనలు పునరావతం కావద్దని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు యువకులు మహిళలు చిన్నారులు,అన్ని వర్గాల వారు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వీట్స్, పండ్లు పంపిణీ



**గజ్వేల్ ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ టూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో భారీ ర్యాలీ నిర్వహించి పలువురికి స్వీట్స్ అందజేశారు అనంతరం ప్రభుత్వ దవాఖానాలలో పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు, డీన్ బాలకృష్ణ, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ఏం, రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడిఎట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,ఆలిండియా లెవల్ లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు మెరిట్ ర్యాంకులు సాధించారని,విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన లో భాగంగా గజ్వేల్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని,ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థల లో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు శ్రీ చైతన్య విద్యా సంస్థలలో చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ సుభాష్,చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన



**-స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం..**
**-స్వామి వారికి ఘనంగా తోమాల సేవ.**
**-అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి తీరు వీది ఉత్సవం.**
**-స్వర్ణగిరీశున్ని చూసి తరించిన భక్తులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా తెలిపారు.

## కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**-బీజేపీ బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని నర్సక్క పేట గ్రామంలో కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని బీజేపీ బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ నర్సక్క పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాం ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఒక వైపు వాతావరణ మార్పులతో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన కోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతు నానవస్థలు పడుతున్నారు.వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వడ్లు కొనగలరు కొన్న ధన్యాన్ని త్వరగా తరలించాలని రైతులు తరపున కోరుతున్నామన్నారు.అనంతరం ఇల్లంతకుంట మండలంలోని 35 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 28 గ్రామాలకే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశారని కొనుగోలు సెంటర్లు లేకపోవడం వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలని కోరుకుంటున్న ప్రజలు.

## పహల్గం ఉగ్ర దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి):**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో జరిగిన ఉగ్రదాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్,జమ్మికుంట అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్,సెక్రటరీ డాక్టర్ ఊడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు.అదేవిధంగా దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అంకం సుధాకర్ మాట్లాడుతూ అమాయకులైన అభం శుభం తెలియని,విదేశీయులు, పర్యాటకులపై దాడి చేసి వారిని హతమార్చడం దారుణమని అన్నారు.పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని,భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎల్.ఆర్.ఎస్ తో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని చేజార్చుకోవద్దు




**-అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు ఇంతకంటే అవకాశం మరొకటి ఉండదు...**
**-ఈ నెల 30లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు. సమయం లేదు. త్వరపడండి...**
**-భూ యజమానులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు , ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం రోజు కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి లతో కలిసి కలెక్టర్ ఎల్ఆర్ఎస్ కు సమర్పించిన ఎల్ 1 , ఎల్ 2 , ఎల్ 3 దరఖాస్తు లపై అవగాహన పరుస్తూ, జిల్లాలోని భూ యజమానులు అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతి ఒక్కరినీ ఎల్.ఆర్.ఎస్. పై వారికి ఉన్న అవగాహన ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. యొక్క విశిష్టత వివరించారు.వారి సందేహాలను నివృత్తి పరుస్తూ , ఎల్.ఆర్.ఎస్ పై నెలకొన్న అపోహలను తొలగింపచేశారు.ఈ నెల 30వ తేదీ నాటికి ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు ముగుస్తున్నందున త్వరపడాలన్నారు. గడువు పొడిగించే అవకాశం లేక పోవచ్చునని , మళ్లీ ఇటువంటి అవకాశాలు రావని , భూ యజమానుదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో అర్హులైన వారందరు ఎల్ ఆర్ ఎస్ రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని మరోసారి గుర్తు చేశారు. ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందన్నారు.ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి సత్వరమే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను , అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి , అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలియజేసారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్. రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమ బద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు , నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. అందుచేత అర్హులైన వారందరు ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమ బద్ధీకరణ చేసుకోవాలని , ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ గడువు మార్చి 31తో ముగియగా , ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదీ అనగా ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించిందని అన్నారు. రాయితీ వర్తింపునకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఎల్.ఆర్.ఎస్. అవగాహన కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ. శోభారాణి , చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , పంచాయతీ అధికారిణి సునంద , భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువులను హతమార్చడం యావత్ మానవాళిని కలవరపరిచింది



**-బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం..**

**మల్యాల. ఏప్రిల్ 23.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

మల్యాల: జమ్మూకశ్మీరులోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో ఉగ్రవాదులు 27 మంది హిందువులను హతమార్చడం యావత్ మానవాళిని కలవరపరిచిందని బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం అన్నారు. జమ్మూకశ్మీర్ లో అమాయక టూరిస్టులను హతమార్చడం ద్వారా టెర్రరిస్టులు మరోసారి తమని తాము పిరికిపందలని నిరూపించుకున్నారు. కశ్మీరు ప్రకృతి అందాలను తిలకించేందుకు వెళ్లిన అమాయక పర్యాటకులు ఉగ్రవాద తూటాలకు బలికావడం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఉగ్రవాద ముష్కరులు హిందువులనే టార్గెట్ చేసి హతమార్చడం ద్వారా వారి అజెండా ఎంటో, వారి ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పారు. గతంలో ఔరంగజేబు వంటి పాలకులు, రజాకార్లు ఉద్దేశపూర్వకంగా హిందువులపై దాడి చేస్తే ఇపుడు టెర్రరిస్టులు హిందువులను ఎంపికచేసుకుని మరీ హతమారుస్తున్నారు. ఉగ్రవాదుల లక్షిత దాడులను ఎదుర్కొనేందుకు హిందువులంతా ఐక్యంగా ఉండాలి. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అవలంభించిన హిందూ వ్యతిరేక, ముస్లిం అనుకూల వైఖరి, అమలు చేసిన కశ్మీరుకు స్వతంత్రప్రతిపత్తి విధానం వల్లే అక్కడ ముస్లిం టెర్రరిజం వేళ్లూనుకుంది. ఆర్టికల్ 370 రద్దు ద్వారా మోదీ సర్కారు కశ్మీరులో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు చేస్తున్న కృషికి యావత్ భారత దేశం పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అండగా నిలబడాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నల్గొండ సురేష్. పిల్లి రాజశేఖర్ . పొన్నం సాయికుమార్ పొన్నగంటి గౌతమ్. కొక్కెర మల్లేశం. కర్బుజచక్రం గౌడ్. గడ్డం నడిపి మల్లేశం. సామ మైపాల్. శ్రీధర్ గౌడ్. రాజ్ కుమార్. నీలం రవి. కటకంహర్షవర్ధన్. గంగిశెట్టి రాజేశం. సంఘ శంకర్. బుధారపు శంకర్. ఉప్పుల సంతోష్. బీరయ్య. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధురాపురి కాలనీలో అధికారుల అండతో జోరుగా అక్రమ నిర్మాణం



**-చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు..**
**-అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని ఆరోపణలు..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్23, మనవార్త.**

ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా,కోర్టులు అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. సరూర్నగర్ సర్కిల్ 5 గడ్డి అన్నారం పరిధిలోని మధురాపురి కాలనీ రోడ్ నెంబర్ 2 లో స్టిల్ ప్లస్ టు అనుమతులు ఉండగా యదేచ్ఛగా నాలుగు అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.